## క్లుప్తంగా

### 'ఫ్యామిలీ డాక్టర్' గ్రామీణులకు వరం



గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

బొమ్మనహాళ్: ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం గ్రామీణులకు వరంలాంటిదని శ్రీధరఘట్ట పీహెచ్‌సీ వైద్యాధికారిణీ గీతాభార్గవి అన్నారు. గురువారం మండలంలోని కొలగానహళ్లిలో ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం నిర్వహించారు. ఆమె రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి సూచనలు, సలహాలందించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. గర్భిణులు, బీపీ, షుగర్ వ్యాధిగ్రస్తులకు పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ ఉమాదేవి, ఎంఎల్‌హెచ్‌పీ బాలాజీ, ఆరోగ్య కార్యకర్తలు వెంకటరమణ, నాగరత్నమ్మ, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

### ప్రభుత్వ అదనపు ఖాజీగా ఆజీంబాషా



ఉరవకొండ: పట్టణ ప్రభుత్వ అదనపు ఖాజీగా పామిడి అజీం బాషాను నియమిస్తూ గురువారం రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ఏఎండీ ఇంతియాజ్ ఉత్తర్వులు వెలువరించారు. ఉరవకొండకు రెండో అదనపు ఖాజీని దం పట్ల పట్టణంలో మైనార్టీలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ అదనపు ఖాజీగా నియమించినందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే, పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డికి పామిడి అజీమ్ బాషా కృతజ్ఞతలు తెలిపారు.

### కుమ్మరి శాలివాహన వెల్ఫేర్ కమిటీ సభ్యుడిగా అంజి



వజ్రకరూరు: మండలంలోని కొనకొండ్ల గ్రామానికి చెందిన కొనకొండ్ల అంజి కుమ్మరి శాలివాహన జిల్లా వెల్ఫేర్ కమిటీ సభ్యుడిగా నియమితులయ్యారు. గురువారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ గౌతమి ఆయనకు నియామకపత్రం అందజేశారు. అంజి మాట్లాడుతూ జిల్లాలో కుమ్మరి శాలివాహనుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో స్టేట్ శాలివాహన కుమ్మరి కార్పొరేషన్ చైర్మెన్ పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

### 'ప్రత్యేక నిధులు మంజూరు చేయండి'

రాయదుర్గంటౌన్: పురపాలక సంఘంలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రత్యేక నిధులు విడుదల చేయాలని కోరుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోపాటు సీఎం కార్యదర్శి ధనుంజయ రెడ్డి వినతిపత్రం అందజేసినట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ శిల్ప గురువారం తెలిపారు. ఇటీవల సీఎం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రిని కలిసి సరిహద్దు ప్రాంతమైన రాయదుర్గం పురపాలక సంఘంలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి వసతి మెరుగుపరిచేందుకు సహకరించాలని కోరామన్నారు.ఈ మేరకు అభివృద్ధి పనులకు సంబంధించి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి రూ.5.50 కోట్లు, కార్యదర్శి ధనుంజయరెడ్డికి రూ.76.80 కోట్ల విడుదల చేయాలని కోరినట్లు ఆమె తెలిపారు. ఇందుకు సంబంధించి ముఖ్యమంత్రి కార్యదర్శి ధనుంజయరెడ్డి ద్వారా ది స్పెషల్ చీఫ్ సెక్రటరీ, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ శాఖలకు సిఫార్సు పంపామన్నారు.

### మద్యం ధ్వంసం



కారుతో మద్యం ధ్వంసం చేస్తున్న దృశ్యం

రాయదుర్గం: రాయదుర్గం స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో (సెబ్) పోలీస్‌స్టేషన్ పరిధిలో పట్టుబడిన 5,204 కర్ణాటక మద్యం టెట్రా ప్యాకెట్లను అనంతపురం సెబ్ అడిషనల్ ఎస్పీ రామకృష్ణ ఆధ్వర్యంలో సెబ్ సీఐ జయనాథ్‌రెడ్డి, ఎస్‌ఐ హరికృష్ణ గురువారం వాహనం ద్వారా ధ్వంసం చేయించారు. వీటి ఖరీదు రూ.1.89 లక్షలుగా గుర్తించారు. 468 లీటర్ల సారా రోడ్డు పాలైనట్టు వివరించారు. కార్యక్రమంలో సెబ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### 'పరిహారం ఇప్పించండి'

డి హీరేహాళ్(రాయదుర్గం): డి హీరేహాళ్ మండలంలోని సాములాపురం, నాగలాపురం గ్రామాల్లో పత్తి, మిరప సాగు చేపట్టి నష్టపోయిన రైతులకు పరిహారం అందించేలా కృషి చేయాలని ఆ గ్రామాలకు చెందిన రైతులు గురువారం డిప్యూటీ తహసీల్దార్ బసవకుమార్‌కు వినతిపత్రం అందజేశారు. రైతులు మాట్లాడుతూ.. ఏప్రిల్ నెల ముందు పత్తి, జూన్ నెలలో మిరప నాటుకుని తెగుళ్లు, అధిక వర్షాలతో నష్టపోయామన్నారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిహారం అందేలా కృషి చేస్తానని డీటీ తెలిపారు.

# మాటకు కట్టుబడే నాయకుడు జగన్

- గడప గడపలో ప్రభుత్వ విప్ కాపు, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి



రాయదుర్గం రూరల్: సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి



విడపనకల్లు: సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

రాయదుర్గం రూరల్: ఎంత కష్టమైనా సరే ఇచ్చిన మాటకు కట్టుబడి విశ్వసనీయత చాటుకునే ఏకైక నాయకుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి అన్నారు. మండలంలోని రాతి బావివంక (బొందనకల్లు) సచివాలయ పరిధిలోని గొల్లలదొడ్డి, చిక్కమ్మ దొడ్డి గ్రామాల్లో మార్కెట్ కమిటీ చైర్మన్ భోజరాజునాయక్, వైస్ చైర్మన్ శ్రీనివాసులు, సర్పంచ్ లక్ష్మీబాయి, వైస్ ఎంపీపీ శాంతాబాయితో కలిసి ఆయన గురువారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. విప్ ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేశారు. ఆయన మాట్లాడుతూ సచివాలయ , వలంటీర్ వ్యవస్థ ద్వారా ఇంటి ముంగిటకే ప్రభుత్వ సేవలు అందజేస్తున్నామన్నారు. మేనిఫెస్టోను పవిత్ర గ్రంథంగా భావించి 98 శాతం హామీలను నెరవేర్చిన ఏకైక నాయకుడు వైఎస్ జగన్ మాత్రమే అన్నారు. గత ఎన్నికల మేనిఫెస్టోలో 610 హామీలిచ్చిన చంద్రబాబు అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలను వంచించాడన్నారు. వార్డు సభ్యుడిగా కూడా గెలవలేని కుమారుడు పప్పునాయుడును ఏకంగా మంత్రిని చేశాడన్నారు. ఇప్పుడేమో దత్తపుత్రుడైన ప్యాకేజీ కళ్యాణ్ ద్వారా ప్రభుత్వం, ముఖ్యమంత్రిపై విమర్శలు చేయిస్తున్నాడన్నారు. అధికారం కోసం అబద్దాల హామీలిచ్చి, అధికారం వచ్చిన తరువాత మాటమార్చే బాబు అండ్ కోను నమ్మి మోసపోవద్దన్నారు. నిత్యం మీ మంచిని కాంక్షించే వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని మరోమారు ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో బోర్‌వెల్ నాగిరెడ్డి, రేకులకుంట శివారెడ్డి, రాజేంద్రరెడ్డి, ఉడేగోళం సొసైటీ అధ్యక్షుడు భీమన్న, హరిశ్చంద్రనాయక్, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యుడు జయరాం నాయక్, శ్రీనివాస్ రెడ్డి, ధనుంజయరెడ్డి, స్వామి నాయక్, ఈరచిక్కణ్ణ వీరేష్ , లోకనాథ్‌నాయక్, రాముడునాయక్, స్టోర్ డీలర్ జగదీష్‌నాయక్, సీజీదొడ్డి ఎర్రప్ప, బాగూరప్ప, పెద్ద రామప్ప, బానేపల్లి అయ్యప్ప, రేకులకుంట సర్పంచ్ ఎర్రిస్వామి రెడ్డి, ఎంపీడీఓ కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

**సీఎం జగన్‌ని మరోసారి ఆశీర్వదించాలి**

విడపనకల్లు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే ప్రజా సంక్షేమం సాధ్యమని, అన్ని వర్గాల ప్రజలను సంక్షేమ పథకాలు ద్వారా ఆదుకుంటున్న ఆయనను మరోసారి ముఖ్యమంత్రిగా ఆశీర్వదించాలని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే, ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి కోరారు. గురువారం మండలంలోని పాలికి గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొన్న విశ్వేశ్వరరెడ్డి ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేశారు. ఆయన మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత పార్టీలతకు అతీతంగా అర్హులైన ప్రతి పథకం వలంటీర్ల ద్వారా నేరుగా ఇంటి ముంగిటకే చేరుస్తున్నారన్నారు. సంక్షేమ పథకాలను ప్రతిపక్ష నాయకులు కూడా అనుభవిస్తూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డిపై బురద జల్లుతున్నారని, అలాంటి వారికి గట్టిగా బుద్ధి చెప్పాలని కోరారు. అంతకముందు విశ్వేశ్వరరెడ్డికి సర్పంచు బోయ దేవేంద్ర, స్థానిక నాయకులు గాజుల చిన్న వెంకటేశులు, పెద్ద వెంకటేశులు, అంగడి శీనా, నాగమ్మ, నాగిరెడ్డి, మనోవిశ్వాసరెడ్డి, జంగం మల్లయ్య, వరదారెడ్డి, బోయ వెంకటేశులు, మాజీ సర్పంచు ఖాశీం, వైస్ సర్పంచు శ్రీనివాసులు, చంద్రశేఖర్‌రెడ్డి, సుంకన్న, నెట్టెప్ప, కురుబ గాలెప్ప, బాలశేఖర్ ఘన స్వాగతం పలికారు. అనంతరం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చిత్రపటానికి విశ్వేశ్వరరెడ్డి సమక్షంలో ప్రజాప్రతినిధులు, మహిళలు క్షీరాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ కరణం పుష్పావతి, జెడ్పీటీసీ హనుమంతు, జేసీఎస్ సచివాలయ కన్వీనర్ భరత్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ బోయ శ్రీరాములు, జెడ్పీ మాజీ సభ్యుడు సింగాడి తిప్పయ్య, ఎంపీడీఓ శ్రీనివాసులు, తహసీల్దారు ఈరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సొంతింటి కల సాకారమే సీఎం లక్ష్యం



రాయదుర్గం: గృహ నిర్మాణాలపై సమీక్ష నిర్వహిస్తున్న విప్ కాపు రామచంద్రారెడ్డి

రాయదుర్గం: పేదల సొంతింటి కల సాకారం చేయాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని, ఆయన ఆశయ సాధనకు కట్టుబడి జగనన్న కాలనీల్లో వంద శాతం ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యేలా అధికారులంతా సమష్టిగా కృషి చేయాలని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి దిశానిర్దేశం చేశారు. గురువారం పట్టణంలోని రోడ్లు, భవనాల శాఖ అతిథి గృహంలో పీడీ కేశవనాయుడు, మున్సిపల్ కమిషనర్ దివాకర్ రెడ్డి, ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ ఇల్లూరి శ్రీనివాసులు, మున్సిపల్ వైస్ చైర్మన్లు శ్రీనివాస్‌యాదవ్, వలీబాషా, మార్కెట్‌యార్డ్ చైర్మెన్ బోజరాజ్‌నాయక్, డి హీరేహాళ్ మండల కన్వీనర్ ఎం. వన్నూర్‌స్వామి, కాంట్రాక్టర్ గొని సత్యనారాయణరెడ్డి, ఎస్సీసెల్ రాష్ట్ర కార్యదర్శి బీటీపీ గోవిందుతో కలసి విప్ హౌసింగ్‌పై సమీక్ష నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పేదలందరికీ ఇళ్ల కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని, గృహనిర్మాణాల్లో ఎక్కడా జాప్యం జరగకుండా వేగం పెంచాలన్నారు. వచ్చే నెలాఖరులోగా జగనన్న కాలనీల్లో వందశాతం నిర్మాణాలు పూర్తిచేసి రాష్ట్రంలోనే రాయదుర్గంను ఆదర్శంగా నిలిపేలా కృషి చేద్దామన్నారు. టీడీపీ హాయంలో ఇంటి నిర్మాణానికి రూ.1.50 లక్షలు చెల్లించినా, ఆ సొమ్మును తిరిగి రుణంగా కట్టుకోవాల్సి వచ్చేదన్నారు. ప్రస్తుతం ఆ పరిస్థితి లేదనే విషయం లబ్ధిదారులకు గుర్తుచేయాలన్నారు. ఒక్కో ఇంటికి రాష్ట్ర ప్రభుత్వం రూ.1.80 లక్షలు చెల్లిస్తూ గృహ నిర్మాణాలకు పెద్దపీట వేస్తోందన్నారు. జగనన్న కాలనీల్లో మౌలిక సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలని హౌసింగ్ అధికారులను విప్ ఆదేశించారు. కాలనీల్లో ప్రధానంగా నీరు, విద్యుత్, డ్రైనేజీ వంటి మౌలిక సౌకర్యాలు సత్వరం మెరుగుపడాలన్నారు.నియోజకవర్గంలో 4,653 ఇళ్లు మంజూరు కాగా, ఇప్పటికే 1,292 ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని అధికారులు వివరించారు. టీడీపీ హయాంలో కాలవ శ్రీనివాసులు హౌసింగ్ శాఖకు మంత్రిగా ప్రాతినిధ్యం వహించినా పెద్దగా ప్రయోజనం చేకూరలేదని విప్ కాపు విమర్శించారు. నియోజకవర్గంలో ఏకంగా 35 వేల మందికి ఇళ్ల పట్టాలిచ్చామంటే కాలవ అసమర్థత ఎలాంటిదో అర్థం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ జయచంద్ర, కౌన్సిలర్లు డిష్ గోవిందు, పక్రుద్దీన్, గుమ్మఘట్ట సచివాలయాల కన్వీనర్ సుధాకర్‌రెడ్డి, వార్డు ఇన్‌చార్జులు గోల్డ్ ఇస్మాయిల్, పార్టీ నాయకుడు గుమ్మఘట్ట కేఎమ్ రాజు, అధికారులు, పార్టీ నాయకులు పాల్గన్నారు.

### విద్యుత్ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించండి

కణేకల్లు: విద్యుత్ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి విద్యుత్‌శాఖ అధికారులను ఆదేశించారు. కణేకల్లులోని విద్యుత్ సబ్‌స్టేషన్ కార్యాలయంలో విప్ కాపు గురువారం విద్యుత్ అధికారులతో సమావేశం నిర్వహించారు. అనంతరం కణేకల్లు విద్యుత్ సబ్‌స్టేషన్‌లో రూ.22 లక్షల వ్యయంతో నిర్మించిన ఏఈఈ కార్యాలయ భవనాన్ని ఆయన ప్రారంభించారు. పాత ఏఈఈ కార్యాలయ భవనం అధ్వాన్నస్థితిలో ఉండటంతో విప్ కాపు రామచంద్రారెడ్డి స్పందించి రూ.22 లక్షలు మంజూరు చేయించిన విషయం విదితమే. కార్యక్రమంలో జెడ్పీటీసీ డి.పద్మావతి, సర్పంచు నిర్మల, ఏపీఎస్‌సీడీసీఎల్ ఏఈఈ శంకర్‌నాయక్,, కళ్యాణదుర్గం డివిజన్ ఈఈ శేషాద్రి శేఖర్, ఏడీ గురురాజ్, సివిల్ విభాగం డీఈఈ రాధాక్రిష్ణ, లైన్ ఇన్‌స్పెక్టర్ విజయకుమార్, మాజీ ఎంపీపీ ఆలేరి రాజగోపాల్‌రెడ్డి, జెడ్పీ మాజీ సభ్యుడు పాటిల్ నాగిరెడ్డి, కణేకల్లు పట్టణ కన్వీనర్ టి.కేశవరెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు పైనేటి తిమ్మప్పచౌదరి, మాజీ అధ్యక్షుడు మారెంపల్లి మారెన్న, మండల జేసీఎ కన్వీనర్ హనుమంతరావు, మార్కెట్ యార్డు మాజీ వైస్ ఛైర్మన్ యంద్రకాయల వన్నూరప్ప, జిల్లా వక్ఫ్‌బోర్డు సభ్యులు పెద్దదేవర మాబుపీరా, సర్పంచులు ఫణీంద్రగౌడ్, అంబాపురం భాస్కర్‌రెడ్డి, సొల్లాపురం భాస్కర్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

### రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

ఉరవకొండ: మండలంలోని రాకెట్ల సమీపంలోని సుంకలమ్మ ఆలయం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో రాకెట్ల గ్రామానికి చెందిన ఇద్దరికి తీవ్ర గాయాలు అయ్యాయి. గురువారం రాకెట్ల గ్రామానికి చెందిన టైలర్ ఎర్రిస్వామి రోడ్డు దాటుతుండగా అదే గ్రామానికి చెందిన దెయ్యాల అనిల్ ద్విచక్ర వాహనంలో వస్తూ ఢీకొన్నాడు. ఘటనలో ఇద్దరూ తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు వెంటనే వారిని ఉరవకొండ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు అనంతపురానికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

### కమ్యూనిస్టు నాయకుడి మృతి

కుందుర్పి: కమ్యూనిస్టు నాయకుడు, స్వాతంత్ర సమరయోధుడు పీఎస్ శర్మ కుమారుడు రాంబాబు(68)అనారోగ్యంతో గురువారం తెల్లవారు జామున మృతి చెందాడు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సత్యనారాయణశాస్త్రి, జెడ్పీటీసీ రాధాస్వామి, జెడ్పీ మాజీ సభ్యుడు రాజగోపాల్, వివిధ పార్టీల నాయకులు మృతదేహాన్నికి నివాళులర్పించారు. రాంబాబుకు భార్య గిరిజ (మాజీ ఎంపీపీ), ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

# సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలి



కౌన్సిల్ సమావేశంలో సమస్యలను ప్రస్తావిస్తున్న కౌన్సిలర్లు

రాయదుర్గంటౌన్: పట్టణంలో సమస్యలను క్షేత్రస్థాయిలో పరిష్కరించేందుకు అధికారులు చొరవ చూపాలని పలువురు కౌన్సిలర్లు కోరారురు. చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప అధ్యక్షతన గురువారం కౌన్సిల్ హాల్‌లో మున్సిపల్ సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. తొలుత కౌన్సిల్ అజెండాలోని తీర్మానించిన అంశాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. కౌన్సిలర్లు గోవిందరాజులు, బండి అజయ్ మాట్లాడుతూ అమృత్ కింద నిధులు మంజూరయితే నీటి సమస్యతోపాటు విద్యుత్ సమస్యల పరిష్కారానికి నిధులు కేటాయించాలని సూచించారు. సురక్ష కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది ప్రోటోకాల్ పాటించడం లేదని అసంతృప్తి వ్యక్తం చేస్తూ సమస్యను కమిషనర్ దృష్టికి తెచ్చారు. 1వ వార్డు కౌన్సిలర్ నాగవేణి మాట్లాడుతూ బొరుగుల బట్టీ కాలుష్యంపై చర్యలు తీసుకోవాలన్నారు. వైఎస్సార్ విగ్రహం వద్ద జరిగే మార్కెట్ వద్ద సులభ్ కాంప్లెక్స్ నిర్మాణం చేయాలన్నారు. జేఆర్ఎస్ కాలనీలో విద్యుత్ వైర్లు కిందకు వాలి ప్రమాదకరంగా ఉన్నాయని, సరి చేయించాలన్నారు. కమిషనర్ దివాకర్‌రెడ్డి మాట్లాడుతూ పట్టణంలో మెరుగ్గా నీటి సరఫరా జరుగుతోందని, కరెంటు సమస్యతో కొంత జాప్యం జరుగుతోందన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్లు శ్రీనివాసయాదవ్, వలిబాషా, కమిషనర్ దివాకర్‌రెడ్డి, డీఈ సురేష్, మేనేజర్ ప్రసాద్, టీపీఎస్ మారుతి, టీఎంసీ నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధికి సీఎం పెద్దపీట



మాట్లాడుతున్న డీవైఈఓ శంకర్‌ప్రసాద్

వజ్రకరూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యాభివృద్ధికి పెద్దపీట వేసి మూడేళ్లలో రూ.33 వేల కోట్లు ఖర్చు పెట్టినట్లు డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్ శంకర్‌ప్రసాద్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని కేవీ జెడ్పీ ఉన్నత పాఠశాలను డీవైఈఓ అకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా పాఠశాలలో పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం పాఠశాలలో అమలమవుతున్న మధ్యాహ్న భోజన పథకం అ మలు తీరును పరిశీలించారు. అలాగే ఎమ్మార్సీని సందర్శించి ఎంఈఓ ఎర్రిస్వామితో సమావేశం నిర్వహించారు. మండలంలో జగనన్న విద్యాకానుక కిట్లు, ట్యాబ్‌ల పంపిణీ, 'నాడు-నేడు' పనుల పురోగతి, మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం డీవైఈఓ విలేఖరులతో మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యార్థుల సంక్షేమంతోపాటు విద్యాభివృద్ధికి మూడేళ్లలో రూ.33 వేల కోట్లు ఖర్చుపెట్టారన్నారు.ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందజేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్సీ సిబ్బంది పాల్గొన్నారు.

# జగనన్న సురక్షతో అర్హులందరికీ ప్రయోజనం

కూడేరు/వజ్రకరూరు/శెట్టూరు/బ్రహ్మసముద్రం: జగనన్న సురక్ష పథకం ద్వారా అర్హులందరికీ ప్రయోజనం చేకూరుతుందని తహసీల్దార్ శేషారెడ్డి అన్నారు. గురువారం కూడేరు మండలంలోని కొర్రకోడులో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ చంద్రశేఖర్, ఎంపీటీసీ సభ్యుడు శివలాల్‌రెడ్డి, సొసైటీ అధ్యక్షుడు గంగాధర్, సచివాలయాల మండల కన్వీనర్ దేవేంద్ర, సూపరింటెండెంట్ నాగభూషణ రెడ్డి, ఈఓఆర్డీ చంద్రమౌలి, ఏఓ విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు. అలాగే వజ్రకరూరు మండలంలోని గంజికుంట గ్రామ సచివాలయంలో సర్పంచు పీపీ జయేంద్రరెడ్డి అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి ప్రసాద్‌రెడ్డి, తహసీల్దార్ అనిల్ కుమార్, ఎంపీడీఓ విజయలలిత, నాయకులు సుంక్యానాయక్, బసవరాజు, శ్యాంప్రసాద్, దేవసహాయం, వెంకటేష్ పాల్గొన్నారు. శెట్టూరు మండలంలోజగనన్న సురక్ష కార్యక్రమం గురువారంతో ముగిసింది. చివరి రోజు మండలంలోని తిప్పనపల్లిలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. డిప్యూటీ తహసీల్దార్ మహేశ్వర రెడ్డి, సచివాలయ కన్వీనర్ తిమ్మరాజు, సర్పంచ్ గంగన్న, పాలయ్య, నాయకులు హరినాథరెడ్డి పాల్గొన్నారు. అలాగే బ్రహ్మసముద్రం మండలంలోని గుండిగానిపల్లి సచివాలయంలో సర్పంచ్ సుజాతమ్మ అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ చంద్రశేఖర్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ బసవరాజు, జిల్లా ప్రచార కమిటీ కార్యదర్శి అశోక్‌రెడ్డి పాల్గొన్నారు.

# ప్రత్యేక ఓటరు నమోదు పారదర్శకంగా చేపట్టండి



బూదగవి గ్రామంలో ఓటరు నమోదు కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్న జెడ్పీ సీఈఓ

ఉరవకొండ/ విడపనకల్లు: రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని అత్యంత పారదర్శకంగా చేపట్టాలని బీఎల్ఓలను జెడ్పీ సీఈఓ భాస్కర్‌రెడ్డి సూచించారు. గురువారం ఉరవకొండ మండలంలోని బూదగవి గ్రామంలో చేపట్టిన ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గ్రామాల్లో బీఎల్ఓలకు అన్నీ రాజకీయ పార్టీలు సహకరించి ఇంటింటి ఓటరు నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. డోర్ నెంబర్లు లేని ఇళ్లకు డోర్ నెంబర్లు కచ్చితంగా ఉండేలా చూసుకోవాలన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 2,15,481 మంది ఓటర్లు ఉన్నారని, 87 గ్రామ పంచాయతీల్లో ఇంటింటి కార్యక్రమం చేపట్టామన్నారు. చనిపోయిన ఓటర్లను గుర్తించి వారి పేర్లను జాబితాను తొలగించేలా బీఎల్ఓలు చర్యలు తీసుకోవాలన్నారు. కొత్త ఓటర్ల నమోదుకు వివరాలు సేకరించాలన్నారు. కార్యక్రమంలో ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ మునీంద్ర, ఎన్నికల సీనియర్ సహాయకులు వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు. అలాగే విడపనకల్లు మండల కేంద్రంలో చేపట్టిన ఓటరు వెరిఫికేషన్ ప్రక్రియను జెడ్పీ సీఈఓ ఆకస్మికంగా తనిఖీ చేశారు.

# పర్యావరణం కోసం వినూత్న కార్యక్రమం



ప్రాజెక్ట్ వర్క్‌లో భాగంగా విద్యార్థులు తయారు చేసిన విత్తన బంతులు



విత్తన బంతులను రోడ్డుకు ఇరువైపులా చల్లుతున్న హెచ్ఎం, ఉపాధ్యాయులు

కణేకల్లు: పర్యావరణం పెంపొందించేందుకు మండలంలోని పెనకలపాడు జెడ్పీ హైస్కూల్ హెచ్ఎం వేణుగోపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు విత్తన బంతుల తయారీతో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. భూమిపై చల్లిన విత్తన బంతుల్లో విత్తనాలు మొలకెత్తి అవి చెట్లుగా మారనున్నాయని హెచ్ఎం తెలిపారు. విద్యార్థులతో కలసి 6 వేల విత్తన బంతులను తయారు చేసి రోడ్డుకిరువైపులా, బీడు భూముల్లో చల్లామన్నారు. కార్యక్రమంలో సర్పంచు నాగమణి, వైస్‌సర్పంచు అనిల్‌కుమార్, పేరెంట్స్ కమిటీ చైర్మన్ రామాంజనేయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### రోగులకు అందుబాటులో ఉండాలి

కళ్యాణదుర్గం: రోగులకు వైద్య సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండాలని డిప్యూటీ డీఎంహెచ్ఓ రాజేష్ సూచించారు. గురువారం సాయంత్రం ఒంటిమిద్దిలోని అర్బన్ హెల్త్ సెంటర్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బంది హాజరు, రోగుల నమోదు పట్టికను పరిశీలించారు. రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. రోగులకు అందించే వైద్యం నాణ్యతగా ఉండాలన్నారు. కార్యక్రమంలో డా. రిహాజైనబ్, సిబ్బంది పాల్గొన్నారు.

### కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

రాయదుర్గంటౌన్: మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్‌చేస్తూ గురువారం సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం ఎదుట బైఠాయించి ధర్నా చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ,, ఎస్ఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.

**పారిశుధ్య కార్మికుల నిరసన**

ఉరవకొండ: గ్రామ పంచాయతీ, స్వచ్ఛభారత్ కార్మికులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఎదుట పంచాయతీ, స్వచ్ఛభారత్ కార్మికులు సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. సీఐటీయూ నాయకులు మధు, రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ఉపాధ్యాయులకు సన్మానం

కూడేరు: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులు హరిక్రిష్ణ, రఘు, సునీత, గాయత్రి, మంజుల, సుజాత ఇటీవల బదిలీ అయ్యారు. వారికి గురువారం పాఠశాల తరపున సన్మానం చేశారు. కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్ ఓబులపతి, హెచ్ఎం శ్రీదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### ప్రతి ఇంటికి నీరు జేజేఎం లక్ష్యం

ఉరవకొండ: ప్రతి ఇంటికీ తాగునీటిని అందించాలన్నదే జల్ జీవన్ మిషన్(జేజేఎం) లక్ష్యమని ఎంపీపీ చంద్రమ్మ, జెడ్పీటీసీ పార్వతమ్మ, సర్పంచ్ లలితమ్మ అన్నారు. గురువారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో జేజేఎంపై అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ ఫామీదాబేగం మాట్లాడుతూ జేజేఎం కింద ప్రతి ఇంటికీ కుళాయి కనెక్షన్ ఇవ్వడానికి 19 మంది సభ్యులతో వీడబ్ల్యూఎస్‌సీ (విలేజ్ వాటర్ అండ్ శానిటేషన్ కమిటీ)ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. సర్పంచ్, గ్రామ కార్యదర్శి పేరుమీద జాయింట్ ఖాతా తెరిచి.. ఇందులో నగదు జమ చేసి గ్రామంలో తాగునీటి మైనర్ మరమ్మతులకు డబ్బును వినియోగిస్తారన్నారు. మండలానికి జేజేఎం నిధులు రూ.27లక్షలు మంజురయ్యాయన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నరసింహులు, గ్రామ కార్యదర్శులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

### ఘనంగా చిన్న సరిగెత్తు

కూడేరు/రాయదుర్గం రూరల్/ రాయదుర్గం టౌన్/బొమ్మనహళ్/కంబదూరు: మొహర్రం పండగలో భాగంగా గురువారం కూడేరులో చిన్నసరిగత్తు కార్యక్రమం భక్తిశ్రద్దలతో నిర్వహించారు. వన్నూరు స్వామి, కుల్లాయి స్వామి , చిన్న వన్నూరు స్వామి, బొడ్డు స్వామి, కబడి పీర్, బుర్రా బాబయ్య పీర్లకు ముజావర్లు పూజలు నిర్వహించారు. శనివారం పానకాలు, ఆదివారం జలధి నిర్వహిస్తామన్నారు. అలాగే రాయదుర్గం మండలంలోని కెంచానపల్లి, వేపరాల, జుంజురాంపల్లి, కొండాపురం, రాతిబావివంక, గ్రామదట్లలో గురువారం రాత్రి చిన్నసరిగెత్తు ఘనంగా నిర్వహించారు. శనివారం పెద్ద సరిగెత్తు, ఆదివారం జలధి కార్యక్రమం నిర్వహిస్తామని ఆయా గ్రామాల పెద్దలు తెలియజేశారు. రాయదుర్గం పట్టణంలోని ఆత్మకూరు వీధిలో వెలసిన లడ్డూ పీర్లు, బళ్లారి రోడ్డు నందు వెలసిన చమ్మా పీర్ల చావిడిల్లో ప్రత్యేక ఫాతెహా నిర్వహించారు. 29న పానకాల సమర్పణ, పెద్ద సరిగెత్తు, 30వ తేదీ జలధి కార్యక్రమాలు జరుగుతాయని ముజావర్లు తెలిపారు. అలాగే బొమ్మనహళ్ మండలంలోని బొమ్మనహళ్, ఎర్రగుడి, బూదివర్తి, శ్రీరంగాపురం, శీర్పి, జీడిపల్లి, తగ్గుపర్తి, రామసాగరం తదితర గ్రామాల్లో పీర్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బొమ్మనహళ్ వన్నూరుస్వామి పీర్లచావిడిలో శనివారం పెద్దసరిగెత్తు, ఆదివారం జలధి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ముజావర్లు తెలిపారు. పండుగ ప్రశాంత వాతావరణంలో చేసుకోవాలని ఎస్ఐ రామకృష్ణయ్య సూచించారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో వివిధ గ్రామాలకు చెందిన ముజావర్లు, నిర్వాహకులు గ్రామపెద్దలతో ఎస్ఐ గురువారం సమావేశం నిర్వహించారు. కంబదూరు మండల కేంద్రంలోని స్థానిక పాత బ్యాంక్ సమీపంలో ఉన్న పీర్ల చావిడిలో పీర్ల దేవుళ్లు కొలువుదీరాయి. శనివారం పానకాలు, ఆదివారం జలధి నిర్వహించనున్నట్లు గ్రామపెద్దలు తెలిపారు.

### పీఎం కిసాన్ సమృద్ధి కేంద్రాల ఏర్పాటు

విడపనకల్లు: మండల కేంద్రంలో పీఎం కిసాన్ సమృద్ధి కేంద్రాలను ఏఓ పెన్నయ్య గురువారం ఏర్పాటు చేశారు. మండలవ్యాప్తంగా 14 పీఎం కిసాన్ సమృద్ధి కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఏఓ తెలిపారు.

### దౌర్జన్యాన్ని అడ్డుకోండి

శెట్టూరు: మండలంలోని బలపంపల్లిలో టీడీపీ నాయకుల దౌర్జన్యం అడ్డుకోవాలని తహసీల్దార్ ఫణికుమార్‌కు క్వారీ యజమాని రమేష్ వినతిపత్రం అందించారు. బలపంపల్లిలో 13 ఏళ్లుగా ప్రభుత్వ అన్ని అనుమతులతో క్వారీ నిర్వహిస్తున్నామని, కరోనా సమయంలో నిలిచిపోయిందన్నారు. ప్రస్తుతం కార్వీ నడిపకుండా తెలుగు దేశం నాయకులు నాగరాజు, తిప్పయ్య, నారాయణ మరికొందరు అడ్డగిస్తున్నారన్నారు. క్వారీలోని సామగ్రి మొత్తాని ధ్వంసం చేసి, అక్కడ ఉన్న ట్రాక్టర్‌ను దౌర్జన్యంగా ఎత్తుకెళ్లారన్నారు. పోలీసులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేదన్నారు. వారి దౌర్జన్యాలను రెవెన్యూ, పోలీసులు అడ్డుకోవాలని వినతి పత్రంలో కోరారు.

### 'పేదలకు ఇంటి స్థలాలివ్వాలి'

కూడేరు: సీపీఐ ఆధ్వర్యంలో గురువారం మండలంలోని బ్రాహ్మణపల్లి రెవెన్యూ పొలం సర్వేనంబర్ 11లో ఉన్న ప్రభుత్వ భూమిని పేదలకు ఇంటి స్థలాల కోసం ఆక్రమించారు. ఆ పార్టీ జిల్లా కార్యదర్శి జాఫర్, మండల నేతలు, పేదలతో కలిసి ఆ స్థలంలోని చెట్లు నరికి సీపీఐ జెండాలు పాతారు. ఆయన అధికారులు స్పందించి మండలంలోని పేదలకు ఈ భూమిలో ఇంటి స్థలాలు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వ్యకాసం జిల్లా ప్రధాన కార్యదర్శి కేశవ రెడ్డి, కమిటీ సభ్యులు నాగరాజు, పెరుగు సంగప్ప, రమణ, గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రామాంజనేయులు, సీపీఐ నాయకులు పాల్గొన్నారు.